# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 170 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్ఇండియా

## పాక్‌ను చిత్తు చేసిన భారత్.. సూపర్-8కు సూర్య సేన

భారత్ ఐ పాకిస్థాన్ మ్యాచ్.. ఎంతో హైప్.. ఎంతో ఉత్కంఠ. క్రికెట్ ప్రపంచం దృష్టంతా అటే. ఎప్పుడు ప్రపంచకప్ జరిగినా ఇదే కథ. ఈసారి కూడా అంతే. కథకు అదే క్లైమాక్స్.. పాకిస్థాన్‌కు అదే వేదన. ఎప్పటిలాగే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్ఇండియా.. చిరకాల ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. మాటకు కట్టుబడి 'మ్యాచ్‌ను బహిష్కరించినా బాగుండు' అనుకుని ఉంటుంది పాకిస్థాన్. ఆడమని, ఆడతామని.. ఎంతో రచ్చ చేసిన ఆ దేశానికి ఇది ఘోర అవమానమే. ఇటు ఇషాన్ కిషన్.. అటు బౌలర్లు రెచ్చిపోయిన వేళ.. కనీస ప్రతిఘటన లేకుండా పాక్ దాసోహమంది.



2

# పాలకుడిని కాదు.. సేవకుడిని



## సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!: రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి

గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడి

తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)

బంజారాభవన్‌లోసంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మానవ జాతి శాంతి మార్గం లో నడవాలని సంత్ సేవాలాల్ అందరిలో స్ఫూర్తి ని నిప్పారని రేవంత్ రెడ్డి కొనియాడారు. అందుకే దేశంలోని 15 కోట్ల మంది లంబాడీలకు మార్గదర్శిగా ఆయన నిలిచారన్నారు. సేవాలాల్ జయంతి అధికారికం గా జరపడం ప్రభుత్వం బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో లంబాడీలు కీలక పాత్ర పోషించారని రాష్ట్రం కోసం సురేష్ నాయక్, కవిత నాయక్ ఆత్మ బలిదానం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో లంబాడీల పాత్ర మరవలేనిదన్నారు. అందుకే తండాలలో రోడ్డు లేకుండా ఏ తండా ఉండకూడదని అన్ని తండాలకు బీటీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రతి తండాలో ప్రభుత్వ స్కూల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తాను అభ్యర్థి గా పోటీ చేసినప్పుడు తండా ల్లో ఉన్న యువకులు తన విజయం లో క్రియాశీలక పాత్ర పోషించారని సీఎం తెలిపారు. తన ..మిగతా 2లో

# ఏఐసీసీ నేతతో ముగిసిన జీవన్ రెడ్డి భేటీ

## జగిత్యాల సమస్యకు చెక్!

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు ముందు కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వర్గాల మధ్య తలెత్తిన విభేదాలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఏఐసీసీ కార్యదర్శి సవాంత్‌తో సమావేశం నిర్వహించారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని జీవన్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రమంతా ఒక పరిస్థితి ఉంటే జగిత్యాలలో మాత్రం మరో పరిస్థితి ఉంది. మిగతా చోట్ల మున్సిపల్ చైర్మన్ పోస్టును దక్కించుకునేందుకు మిగతా పార్టీలతో మంతనాలు సాగించాల్సిన పరిస్థితి ఉంటే జగిత్యాలలో మాత్రం సొంత నేతలతోనే బుజ్జగింపులకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వర్గాల మధ్య

..మిగతా 2లో



# మంత్రులు, పీసీసీ చీఫ్‌తో సీఎం జూమ్ మీటింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)

మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, డిప్యూటీ చైర్ పర్సన్ ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. సోమవారం, ఫిబ్రవరి 16వ తేదీ) మున్సిపల్, కార్పొరేషన్‌లకు సంబంధించి చైర్ పర్సన్, డిప్యూటీ చైర్ పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే వీటిపై కసరత్తు చేసిన కాంగ్రెస్ పార్టీ.. రేపు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైతం కూడా దృష్టి సారించింది. ఏమాత్రం ఏమరపాటుకు లోనుకాకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా హంగ్ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జూమ్ మీటింగ్‌లో చర్చించారు. దీనిలో భాగంగా నేతలకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 116 మున్సిపాలిటీలలో 64 మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజారిటీ సాధించింది.



# బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారం

## భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

ఎన్నికల్లో ఘన విజయం సాధించిన

తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ

నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన

ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం

దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

2

# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం

కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు

2

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు



# పాలకుడిని కాదు.. సేవకుడిని



మొదటి పేజీ తరువాయి...

20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం లో ప్రతి సందర్భంలో లంబాడా సోదరులు తనకు అండగా నిలిచారన్నారు. పేదవాడికి ప్రభుత్వం ఇచ్చే గౌరవం రేషన్ కార్డని సీఎం తెలిపారు. కార్డు ఉన్నవారందరికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదల ఇళ్ళకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని 50 లక్షల పేదల ఇళ్ల లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం అన్నారు. గడిచిన 2 ఏళ్లలో ఆర్టీసీ ఉచిత ప్రయాణం కోసం రూ.9,000 కోట్లు ప్రభుత్వం ఖర్చుపెట్టిందన్నారు.ఇటీవల జరిగిన గ్రూప్-1పై అక్రమ కేసులు వేస్తే పోరాడి ఉద్యోగాలు ప్రకటించామన్నారు. గ్రూప్-1లో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. దీనిపైన ఎవరికైనా అనుమానం ఉంటే లెక్కపెట్టుకోవాలని సీఎం సవాల్ విసిరారు. దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ లకు రిజర్వేషన్లు ఇచ్చారని, అసైన్డ్ పట్టాల రూపం లో గిరిజనులకు భూములు పంచారన్నారు. తమ ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవని అందుకే నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి గొప్పస్థానాలకు ఎదగాలన్నారు.

# తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్ఇండియా

భారత్ ఐ పాకిస్థాన్ మ్యాచ్.. ఎంతో హైప్.. ఎంతో ఉత్కంఠ. క్రికెట్ ప్రపంచం దృష్టంతా అటే. ఎప్పుడు ప్రపంచకప్ జరిగినా ఇదే కథ. ఈసారి కూడా అంతే. కథకు అదే క్లైమాక్స్.. పాకిస్థాన్‌కు అదే వేదన. ఎప్పటిలాగే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్ఇండియా.. చిరకాల ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. మాటకు కట్టుబడి 'మ్యాచ్‌ను బహిష్కరించినా బాగుండు' అనుకుని ఉంటుంది పాకిస్థాన్. ఆడమని, ఆడతామని.. ఎంతో రచ్చ చేసిన ఆ దేశానికి ఇది ఘోర అవమానమే. ఇటు ఇషాన్ కిషన్.. అటు బౌలర్లు రెచ్చిపోయిన వేళ.. కనీస ప్రతిఘటన లేకుండా పాక్ దాసోహమంది.

ఇషాన్ భారత్ హీరో. పిచ్ బ్యాటింగ్‌కు అంత తేలికగా లేకున్నా, తన సహజశైలిలోనే విరుచుకుపడ్డ ఈ ఓపెనర్ ఓ మెరుపు ఇన్నింగ్స్‌తో.. పాక్ స్పిన్ వ్యూహాన్ని ఛేదించాడు. అతడి శ్రమను బౌలర్లు వృథా పోనివ్వలేదు. స్‌తో, స్పిన్‌తో పాక్ లైనప్‌ను మడత పెట్టేశారు. ఛేదనలో చాలా ముందే ఆ జట్టు పనైపోయింది. హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా.. టీ20 ప్రపంచకప్ సూపర్ 8కు దూసుకెళ్లింది.

టీ20 ప్రపంచకప్‌లో టీమ్ఇండియా వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్-ఎ పోరులో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (77; 40 బంతుల్లో 10ఐ4, 3ఐ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్ మొదట 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. సయిమ్ అయూబ్ (3/25), తారిఖ్ (1/24) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. బుమ్రా (2/17), హార్దిక్ (2/16), అక్షర్ (2/29), వరుణ్ (2/17) ధాటికి 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (44; 34 బంతుల్లో 6ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్.



చేతులెత్తేసిన పాక్: లక్ష్యం చిన్నదేమీ కాకపోయినా.. అసాధ్యమైంది కూడా కాదు. కానీ పాక్ ఏ దశలోనూ పోటీలో లేదు. ఛేదన మొదలైన పది నిమిషాల్లోనే ఆ జట్టు ఎదురీదాల్సిన పరిస్థితుల్లో నిలిచింది. పాక్ స్పిన్నర్ల హవా సాగిన పిచ్‌పై.. ఆ జట్టు టాప్ ఆర్డర్ వెన్ను విరిచారు భారత పేసర్లు. హార్దిక్ తొలి ఓవర్లోనే ఫర్హాన్‌ను ఔట్ చేస్తే.. బుమ్రా రెండో ఓవర్లో సయిమ్, సల్మాన్ ఆఘాలను వెనక్కి పంపాడు. 13/3తో పాక్ కష్టాల్లో కూరుకుపోయింది. ఆ తర్వాత స్పిన్నర్ల మాయ మొదలైంది. అయిదో ఓవర్లో బాబర్ అజామ్ (5)ను అక్షర్ ఔట్ చేయడంతో పాక్ 34/4కు పరిమితమైంది. ఆ దశలో ఉస్మాన్ ఖాన్, షాదాబ్ (14) నిలబడి, పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ఉస్మాన్ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. 10 ఓవర్లకు పాక్ స్కోరు 71/4. కానీ అక్షర్ బౌలింగ్‌లో ఉస్మాన్‌ను ఇషాన్ స్టంపౌట్ చేయడంతో పాక్ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. తర్వాతి ఓవర్లోనే నవాజ్‌ను కుల్‌దీప్, ఆ తర్వాత షాదాబ్‌ను తిలక్ వర్మ ఔట్ చేయడంతో 78/7తో పాక్ ఓటమి ఖాయమైపోయింది. మిగతా ఆట లాంఛనమే.

ఒత్తిడి తెచ్చినా..: పరీక్షిస్తున్న పరిస్థితుల్లో అంతకుముందు టీమ్ఇండియా మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించింది. బంతి బాగా తిరుగుతున్న పిచ్‌పై పాక్ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. భారత బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా టీమ్ఇండియా అంత స్కోరు చేయడానికి ప్రధాన కారణం ఇషాన్ ఇన్నింగ్స్. స్ట్రోక్‌ప్లేకు కష్టంగా ఉన్న పరిస్థితిల్లోనూ అతడు చెలరేగిపోయాడు. దూకుడు లోపించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిలక్ వర్మ (25; 24 బంతుల్లో 2ఐ4, 1ఐ6), కెప్టెన్ సూర్యకుమార్ (32; 29 బంతుల్లో 3ఐ4)ల ఇన్నింగ్స్ కూడా విలువైనవే. ఆఖర్లో దూబె (27; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6) బ్యాట్ ఝళిపించాడు. మంచి టర్న్ లభిస్తుండడంతో పాక్.. రికార్డు స్థాయిలో ఆరుగురు స్పిన్నర్లను ఉపయోగించింది. టీ20 ప్రపంచకప్‌లో ఇంతకుముందు ఏ జట్టూ ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు.

ఇషాన్ ధనాధన్: మందకొడి పిచ్‌పై టీమ్ఇండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. స్పిన్‌తో బౌలింగ్ దాడిని ఆరంభించిన పాకిస్థాన్ సత్ఫలితాన్ని రాబట్టింది. అస్థిర ప్రదర్శనను కొనసాగిస్తూ.. ఓపెనర్ అభిషేక్ ఖాతా అయినా తెరవకుండానే నిష్క్రమించాడు. సల్మాన్ ఆఘా అతణ్ని ఔట్ చేశాడు. అభిషేక్ స్థానంలో వచ్చిన తిలక్‌ను బ్యాట్ ఝళిపించకుండా పాక్ బౌలర్లు అడ్డుకోగలిగారు. కానీ సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను ఆపలేకపోయారు. పరిస్థితులకు సంబంధం లేకుండా అతడు బ్యాట్ ఝళిపించాడు. బంతి బాగా టర్నవుతున్నా అతడు తనవైన షాట్లు ఆడడానికి వెనుకాడలేదు. షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. ఆఘా ఓవర్లో ఫోర్, సయిమ్ ఓవర్లో ఫోర్, అబ్రార్ ఓవర్లో 6, 4తో విరుచుకుపడ్డాడు. అబ్రార్ మరో ఓవర్లో వరుసగా రెండు బంతులను బౌండరీ దాటించి అర్ధశతకం (27 బంతుల్లో) పూర్తి చేశాడు ఇషాన్. షాదాబ్‌నూ అతడు వదల్లేదు. అతడి బౌలింగ్‌లో వరుసగా 6, 4 దంచేశాడు. 8.3 ఓవర్లలో 88/2తో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. భారీ స్కోరు దిశగా పరుగులుపెట్టింది. కానీ సయిమ్ అయూబ్ బౌలింగ్‌లో ఓ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ఇషాన్ బౌల్డ్ కావడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. పాక్ స్పిన్నర్లు.. బ్యాటర్లకు స్వేచ్ఛనివ్వలేదు. పరిస్థితులను అర్థం చేసుకున్న సూర్యకుమార్, తిలక్ ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యారు. తిలక్ ఎక్కువగా ఇబ్బందిపడకపోయినా.. సాధికారికంగా కూడా కనపడలేదు. అయినా 14 ఓవర్లలో 125/2తో భారత్ బాగానే కనిపించింది. కానీ జోరందుకోవాల్సిన దశలో ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సయిమ్.. వరుస బంతుల్లో తిలక్, హార్దిక్‌లను ఔట్ చేశాడు. సూర్య, దూబె విపరీతంగా బాదకపోయినా.. అయిదో వికెట్‌కు 33 పరుగులు జోడించడం ద్వారా జట్టు స్కోరు 170 దాటడంతో తమ వంతు పాత్ర పోషించారు. దూబె.. నవాజ్ బౌలింగ్‌లో ఫోర్, అబ్రార్ బౌలింగ్‌లో సిక్స్ బాదేశాడు. మిస్టరీ స్పిన్నర్ తారిఖ్ ఓవర్లోనూ ఓ ఫోర్ కొట్టాడు. అయితే ధాటిగా ఆడే ప్రయత్నంలో తారిఖ్ బౌలింగ్‌లో సూర్య ఔటయ్యాడు. షహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఫోర్, సిక్స్ బాదడం ద్వారా రింకు (11 నాటౌట్) భారత్‌కు విలువైన పరుగులు అందించాడు.





## హంగ్ మున్సిపాలిటీల కోసం


# కాంగ్రెస్ అరాచకం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు.గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

# బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)



బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది.

ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు.

ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఏఐసీసీ నేతతో ముగిసిన జీవన్ రెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి...

కుర్చీలాట కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఏఐసీసీ కార్యదర్శి సవాంత్‌కు అప్పగించారు. ఈ నేపథ్యంలో సవాంత్, మంత్రి అడ్లూరితో జీవన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశం కాసేపటి క్రితం ముగిసింది.

**నా సూచనలు పరిగణలోకి తీసుకోండి :**

ఈ సందర్భంగా సవాంత్‌తో జీవన్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఇచ్చిన 16 బీఫామ్ ల్లో 9 చోట్ల గెలిచామని అదే సంజయ్ కు 34 బీఫామ్ లు ఇస్తే 14 మాత్రమే గెలిచారని సవాంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. సంజయ్ పక్కన పెట్టిన 9 మంది ఇండిపెండెంట్లు కూడా గెలిచారని తన వర్గానికి బీ ఫామ్ లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నా ఆలోచనలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం మాట్లాడుతూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని జీవన్ రెడ్డి చెప్పినట్లు మంత్రి అడ్లూరి వెల్లడించారు. జగిత్యాలపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. ఈ భేటీతో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమస్యకు చెక్ పడినట్లేననే టాక్ వినిపిస్తోంది. మరి రేపు చైర్ పర్సన్ ఎంపిక వేళ సజావుగానే సాగుతుందా లేక ఏదైనా ట్విస్ట్ ఉండబోతోందా అనేది వేచి చూడాలి.

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో
# అంగరంగ వైభవంగా మహా శివరాత్రి వేడుకలు



అత్తాపూర్ రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో మహా శివుని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ప్రణవ భక్త సమాజం సభ్యులు



పరమ శివుని దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు

**బుద్వేల్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**


రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో ఆదివారం మహా శివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయాల వద్ద భక్త జన సందోహం కనిపించింది. అత్తాపూర్ రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో రాజేం ద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ పాల్గొని పూజలు చేశారు. ప్రణవ భక్త సమాజం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొంద్ర నర్సింహ్మ, పుస్తకాల అశోక్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండ ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు పరమ శివుని దర్శించుకుని పూజలు చేశారు. రాజేంద్రనగర్ హరి హర క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి అనంతాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజలలో వందల సంఖ్యలో భక్తు లు పాల్గొన్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ బస్తీ పెద్దలు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి శ్రీరాములు లు పూజలలో పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ ఉపవాస దీక్షలలో ఉన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. కాటేదాన్ శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయ కమిటీ ప్రతినిధులతో పాటు కాటేదాన్. శివరాంపల్లి ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొని బోళా శం కరుణ్ణి దర్శించుకున్నారు. రాత్రంతా జాగరణ కార్యక్రమాలు జరిగాయి. భజనలతో శివాలయాలు మార్మోగాయి. అత్తాపూర్ లోని శ్రీ బ్రహ్మసూత్ర శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు కన్నుల పం దువగా జరిగాయి. గణపతి హోమం, రుద్రాభిషేకం, లింగోద్భవ మహా న్యాస అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



చిన్న అనంతగిరి శివాలయంలో జన సందోహం



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులు



రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం లో మహా శివుని దర్శించుకున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాజేంద్రనగర్ బస్తీ పెద్దలు కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి శ్రీరాములు



హరిహర క్షేత్రం లో ఉపవాస దీక్షలో ఉన్న వారికి పండ్లు పంపిణీ చేస్తున్న తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ



అత్తాపూర్ శ్రీ బ్రహ్మ సూత్ర శివాలయంలో దేవాలయ కమిటీ సభ్యులు



కాటేదాన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలలో పాల్గొన్న భక్తులు

# పామాపురం శ్రీ భ్రమరాంబ రామేశ్వర ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

**శ్రీ రామేశ్వరుడిని దర్శించుకున్న మూలమల్ల భీం రెడ్డి**

**అక్షరరెడ్డి(బీ.డీ.ఎస్)ని సన్మానించిన ఆలయ నిర్వాహకులు**

**కొత్తకోట, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**


మండలంలోని పామాపురంలో వెలసిన భ్రమరాంబ సహిత రామేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చి ఉపవాస దీక్షతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రామకృష్ణా పురం మాజీ సర్పంచ్ మూల మల్ల భీంరెడ్డి, ఎం పరిమళ



జయసింహ రెడ్డి,, అక్షరా రెడ్డి , మనోహర్ రెడ్డి,గైనోళ్ళ సుధ కృపాకర్ రెడ్డి లు స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షారా రెడ్డిని



ఆలయ నిర్వాహకులు శాలువా తో సన్మానించారు.




# కోస్గి మున్సిపల్ చైర్మన్‌గా నాగులపల్లి నరేందర్

**ప్రమాణ స్వీకార ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు**

**కోస్గి, ఫిబ్రవరి 15(నమస్తే ఉదయం)**

కోస్గి మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం (16వ తేదీ) మున్సిపల్ అధికారులు నూతన చైర్మన్, పలకవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కోస్గి నూతన మున్సిపల్ చైర్మన్ గా నాగులపల్లి నరేందర్ ను ఇటీవల ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్నుకోనున్నారు. ఈ సందర్భంగా కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి. కోస్గి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజ్జు రాములు. కోస్గి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ లు మాట్లాడుతూ... ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని కోరారు.







# పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వర ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్**

**బాబుల్ రెడ్డి నగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వాగతం పలికిన మాజీ వార్డ్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15(నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వర దేవాలయం , టీఎస్ కాలనీ శివాలయం, ఆదర్శ కాలనీ శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్ లు పాల్గొనే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశి గారి యాదగిరి, గట్టయ్య,సీతారామయ్య,పాల్, ఎర్ర నవీన్, బసప్ప, బాస మహేందర్, సీతారాం, పాండు ,మామిడి చెట్టు యాదగిరి ,భూపతి రెడ్డి, కూరపాటి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ కాలనీలో పున్న కృష్ణయ్య, దొంత రాజు, ఉడేచర్ల మల్లేష్ ,ఒగ్గు జనార్ధన్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**బాబుల్ రెడ్డి నగర్ లో...**

బాబు రెడ్డి నగర్ లో జరిగిన మహాశివ రాత్రి సందర్భంగా శివాలయంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు స్థానిక కాంగ్రెస్ నాయకులు ,మాజీ వార్డ్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బాబుల్ రెడ్డి నగర్‌లో జరిగిన సేవా లాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# బంజారాలు ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

**బుద్వేల్, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**

బాబుల్ రెడ్డినగర్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయ ంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ బంజారాల కోసం చేసిన సేవలను కొనియాడారు. బంజార లు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కుల సాధన కు ఉద్యమించాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుని ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను పొందుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, నాయకులు టి. ప్రేంగౌడ్, పి.సంతోష్ గౌడ్, గోపాల్ నాయక్, హీరాలాల్, గోపాల్, కిషన్ నాయక్, కిషోర్, జగన్, మల్లేశ్, సురేశ్, కెఎస్ రెడ్డి, బి. గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీలో.....**

బంజరా ల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఆదివారం బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీలో ఘనంగా జరిగాయి. బంజరా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి శ్రీహరి నాయక్ మాట్లాడుతూ, బంజరా సమాజానికి ఆధ్యాత్మిక నాయకుడు, సంఘ సంస్కర్త అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న ఆంధ్రప్రదేశ్ అనంతపూరం జిల్లా గూటి మండలం, రామ్ నాయక్ తండా లో ధర్మని, భీమా నాయక్ దంపతులకు జన్మించారని గుర్తు చేసుకున్నారు. బంజార కమ్యూనిటీ ని మేలుకొలుపి వారికి జీవన శైలిని నేర్పి అందరిని ఆదర్శ ప్రాయులుగా చేసిన ఘనత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కు దుక్కుతుందన్నారు. బంజారాల ఆరాధ్య దైవం, బంజార ల సంస్కృతి సం ప్రదాయాలను, మూడనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన హేతు వాదులు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం న్యూ గ్రీన్ సిటీ పురవీధులలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటం తో భారీ ఊరేగింపు నిర్వహించారు.



బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ లో జరిగిన శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బంజారా లు

# శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలపై జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ

### అలంపూర్ భక్తుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు





**గద్వాల జిల్లా ప్రతినిధి (అలంపూర్), ఫిబ్రవరి 15(నమస్తే ఉదయం)**

మహా శివరాత్రి సందర్భంగా అలంపూర్ శ్రీ శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు తుంగభద్ర నది తీరం వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని, కీలక ప్రాంతలలో పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు పేర్కొన్నారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తుల రాకపోకలు సులభంగా సాగేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆటో సర్వీసులను పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించి, ఎక్కడా రద్దీ పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక మహిళా పోలీస్ సిబ్బందిని నియమించినట్లు, తుంగభద్ర నది వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక శాఖ, వైద్య బృందాలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రథోత్సవం , ప్రధాన పూజా కార్యక్రమాల సమయంలో జనరద్దీ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని, శ్రీ జోగుళాంబ అమ్మవారిని దర్శించుకొన్నారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి15 (నమస్తే ఉదయం)**

శివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, కళ్యాణ్ నగర్ శివాలయంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బంధిగ బాలనరసింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ జిల్లా శివ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు చంద్రపాల్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీలకంఠుడైన మహాదేవుని కరుణాకటాక్షం ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాన్ని నింపాలి

### అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతి ప్రసరించే శివతత్త్వం మనందరినీ సన్మార్గంలో నడిపించాలి

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ వి. రామారావు నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర శివపార్వతి ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత ఆలయం, ఫతేనగర్ డివిజన్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం, శ్రీ శ్రీ శ్రీ పాపనాశేశ్వర స్వామి దేవస్థానం, కూకట్ పల్లి లోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలలో నిర్వహిచిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఆలయకమిటీల ఆహ్వానల మేరకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై



స్వామివారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో మధ్య అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సత్యం శ్రీరంగం ని శాలువాతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే దైవం ఆ బోళా శంకరుడని, స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా అష్టైశ్వర్యములతో జీవించాలన్నారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులకు ఆ దేవదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా వుండాలని ఆ పరమశివుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్ పుత్, నర్సింహా యాదవ్, సత్యం, సప్పిడి భాస్కర్, ఆలయ చైర్మన్ జి. నాగేశ్వరరావు, ధర్మకర్త శ్రీకాంత్ ముదిరాజ్, గిరిధర్, అహ్మద్, భారతమ్మ, వరహాల స్వామి, వినయ్ ముదిరాజ్, గుండా జ్యోతి, రామేశ్వరి, రాము, భక్తులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# కూడవెల్లి సంగమంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మార్కెట్ చైర్మెన్, మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు

**అలంపూర్, ఫిబ్రవరి 15(నమస్తే ఉదయం)**

శ్రీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ కూడవెల్లి సంగమం శివాలయం లో భక్తులు ఈశ్వరునికి అభిషేకం చేసారు. కొత్తకోట మండలం రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి, మధనపురం మాజీ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి భీంరెడ్డి, గద్వాల్ మండలం అనంతపురం మాజీ సర్పంచ్ భాగ్య విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు సంగమం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ పూజారి వీరికి తీర్థ ప్రసాదం అందచేసి ఆశీర్వదించారు. పూజలలో కలుగొట్ల వెంకటరామి రెడ్డి, కొన్నూరు మనోహర్ రెడ్డి, జయసింహారెడ్డి పరిమళ, అక్షర పాల్గొన్నారు. వీరికి ఆలయ వ్యవస్థాపక కార్యనిర్వహక కార్యదర్శి సందీప్ స్వాగతం పలికారు.



# మహాదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ లో రామకృష్ణ వీధిలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవీందర్ కుమార్ సతీమణి లావణ్య శివునికి అభిషేకం, ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆ మహా దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి శుభ సందర్భముగా మహా శివుని దర్శించుకుని భక్తులు శివలింగానికి పూజలు అభిషేకం నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని తెలిపారు.



# శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయంలో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**

కూకట్ పల్లి జోన్ పాపిరెడ్డి నగర్ లోగల శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయంలో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఇతర నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ క్షమిటి సభ్యులు ఎమ్మెల్యే తో పాటుగా ఇతర నేతలను శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, సీనియర్ నేతలు నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవ్ రెడ్డి, బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ ధర్మరావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు నేతలు రాపోలు తిరుపతిరెడ్డి, పి. శంకర్ రెడ్డి , తాటి కిరణ్, వనం. ఆంజనేయులు, ముత్యం వెంకటరెడ్డి, పాండుగౌడ్ , జనపల్లి వెంకటరెడ్డి, నల్లసాని. బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జాలపు,శంకర్ రెడ్డి, నరసింహులు పద్మశాలి, ప్లంబర్ యాదగిరి, వెంకటేశ్వర రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపాల్, రామ నర్సింహారెడ్డి, సత్యనారాయణ, దశరథ, వెంకటేష్, ఉదయ్ కుమార్, మహేష్, రఘు, నర్సింలు, వినయ్, నరసింహ, లక్ష్మణ్ మేస్త్రి, లక్ష్మమ్మ, శోభ, పద్మ, కర్ణ, పద్మ, బస్తి వాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కెపిహెచ్‌బి మూడో రోడ్‌లో కన్నుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు

### మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ యువ నాయకులు గాదె శివ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (నమస్తే ఉదయం)**

మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ కేపీహెచ్‌బీ మూడో రోడ్డులోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మోటేపల్లి రంగమోహన్ తో కలిసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ మహాశివుని దర్శించుకుని అర్చన, అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ మహాదేవుడు శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరి ఇళ్లలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ఎస్సై లింగం, ఉపేంద్రనాయుడు, వరుణ్, వెంకటేష్, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733